ఆరోగ్యాంధ్రే లక్ష్యం



ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను



బోడవాడలో రోగులతో మాట్లాడుతున్న నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటి వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగమోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. స్థానిక తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజలకు ఏమాత్రం ఆర్థికభారం లేకుండా నాణ్యమైన వైద్యాన్ని అందరికీ అందుబాటులో తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గుండెపోటుకు గురైన వారికి తక్షణ వేయాల్సిన రూ.40వేల విలువైన ఇంజెక్షన్‌ను కూడా ఉచితంగా ఇస్తుందని వివరించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిని రూ. 3కోట్లతో పునర్నిర్మాణం చేశామన్నారు. గత టీడీపీ పాలనలో ఈ వైద్యశాలలో ఇద్దరే డాక్టర్లు ఉండగా, అదనంగా మరో ఐదుగురు వైద్యులను నియమించినట్లు వివరించారు. పడకల సంఖ్యను కూడా 30 నుంచి 50కి పెంచామన్నారు. గతంలో ఒకే ఆస్పత్రి ఉండగా తొర్రగుంటపాలెం, జగనన్న కాలనీల్లో రెండు కోట్ల రూపాయలతో రెండు అర్బన్‌హెల్త్ సెంటర్లను నిర్మించి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అనంతరం వైద్యసిబ్బందిచే ఎమ్మెల్యే ఉదయభాను రక్తపోటు, మధుమేహ పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 607 మందికి వైద్యపరీక్షలు చేయగా, రోగులకు ఎమ్మెల్యే ఉదయభాను ఆరోగ్య సురక్ష కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్లు కొలగాని రాము, నూకల సాంబ, గింజుపల్లి వెంకట్రావు, పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, సచివాలయాల కన్వీనర్లు కాసర్ల బాలస్వామి, గుంజుపల్లి కృష్ణ, కృపారావు, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునిహేరా, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు, సీడీపీవో లక్ష్మీభార్గవి, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మోతీబాబు, వైద్యులు రాజకుమార్, శైల, సీతారామ, దీనా, సౌజన్య, హెల్త్ సూపర్‌వైజర్ జానకిదేవి పాల్గొన్నారు.

పేదల కోసమే వైద్యశిబిరాలు... ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వీరులపాడు: నిరుపేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్యశిబిరాలు నిర్వహిస్తోందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని బోడవాడ, జమ్మవరం గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకే మేలు జరిగేలా ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు కరువయ్యాయని గుర్తుచేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించడమే కాకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. ఎంపీపీ కోటేరు లక్ష్మీ, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, వైద్యాధికారి గౌతమ్, సర్పంచ్ శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, నన్నెబోయిన తిరుమలరావు, నాయకులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

దబ్బాకుపల్లి(వత్సవాయి) : పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని ఎంపీపీ కొలుసు రమాదేవి కొనియాడారు. మండలంలోని దబ్బాకుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన సర్వే ఆధారంగా అందరికీ వైద్యపరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషిచేస్తోందని వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదని గుర్తుచేశారు. జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, సర్పంచ్ కొట్టె నగేష్, ఏఎంసీ డైరెక్టర్ పండగ శ్రీను, వైద్యాధికారిణి సుష్మాప్రియదర్శిని, వైద్యశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రామిరెడ్డిపల్లిలో ..

నందిగామ: ప్రజల ఆరోగ్యానికి జగనన్న ప్రభుత్వం ఇస్తున్న భరోసానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామిరెడ్డిపల్లిలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు.రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇటువంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటిపట్టు గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, వైద్యశాఖతోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమంచిపల్లిలో ..

అనుమంచిపల్లి (జగ్గయ్యపేట): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రమేష్ బాబు పిలుపునిచ్చారు. గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ పానుగంటి త్రివేణి నాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఈ వైద్యశిబిరాల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్లు వివరించారు. బూచవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు 375 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అనిల్‌కుమార్, ప్రశాంతి, కీర్తిరెడ్డి, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రావణ్‌కుమార్, సచివాలయ, ఐసీడీఎస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



రామిరెడ్డిపల్లిలో కిట్లు పంపిణీ చేస్తున్న రవిశంకర్



దుబ్బాకుపల్లిలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ దేవమణి



అనుమంచిపల్లిలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు

క్లుప్తంగా

నేడు పెనుగంచిప్రోలులో గడప గడపకు మనప్రభుత్వం

పెనుగంచిప్రోలు: మండల కేంద్రం పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద నుంచి శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఈ కార్యక్రమానికి హాజరై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తారని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆలయానికి రూ.10లక్షలు మంజూరు

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు): శిథిలావస్థలో ఉన్న గంటలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.10లక్షల నిధులు మంజూరైనట్లు సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ద్వారా టీటీడీ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి సహకరించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు సామినేని ఉదయభానుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

756 మందికి వైద్య పరీక్షలు



నందిగామ: నందిగామ పట్టణంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ఐదు సచివాలయాలకు సంబంధించి అనాసాగరంలోని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు పాల్గొని 756మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు.

పౌష్టికాహార ప్రదర్శన



అనుమంచిపల్లి (జగ్గయ్యపేట): స్థానిక గ్రామ సచివాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాల ప్రదర్శనను చిలకల్లు ఐసిడిఎస్ సిడిపివో లక్ష్మీ భార్గవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లల ద్వారా గర్భిణులు, , బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామన్నారు. ప్రదర్శనలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేసిన 50రకాల పౌష్టికాహార పదార్థాలను గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ త్రివేణి నాయుడు, సూపర్‌వైజర్ దుర్గ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం

జగ్గయ్యపేట అర్బన్: భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమైనదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భగా ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్యే ఉదయభాను శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఉదయభానును డివిజన్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులను అమలు చేస్తోందన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనేలా పేద పిల్లలను సుశిక్షితులుగా తయారుచేయడంలో ఉపాధ్యాయులు ధృడసంకల్పంతో కృషిచేస్తున్నారంటూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. డివిజన్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమరగిరి భరద్వాజ్, కార్యదర్శి షేక్ కాలేశా, కోశాధికారి బోనం ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



ఉదయభానును సన్మానిస్తున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

తల్లిదండ్రులకు చిన్నారుల అప్పగింత

నందిగామ: పట్టణంలోని డివిఆర్ కాలనీకి చెందిన చిన్నారులు నాగేళ్ల కృష్ణ , వినోద్‌ను గురువారం నందిగామ పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అన్నదమ్ములు కృష్ణ, వినోద్ మానసికంగా ఇబ్బందిపడుతూ స్థానికులను సైతం అసౌకర్యానికి గురిచేస్తుండటంతో న్యాయమూర్తి అనుమతితో పోలీసులు వారిని చికిత్సనిమిత్తం గతేడాది జూలైలో విశాఖపట్నంలోని మానసిక వైద్యశాలకు తరలించారు. ఏడాదిపాటు చికిత్స అందించడంతో వారి ఆరోగ్యం కొంతమేర మెరుగుపడినందున వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు ఇన్‌స్పెక్టర్ హనీష్ చిన్నారులిద్దరిని విశాఖపట్నం నుంచి నందిగామ తీసుకువ,చ్చారు. న్యాయమూర్తి ఎదుట వారిని హాజరుపరచి, అనంతరం వారిని తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారులకు అవసరమైన మందులను ప్రతినెలా విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పొందేలా పోలీసులు, వైద్యులతో మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యం కొంతమేర మెరుగుపడటంపై వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు.

నేడు వెంకటాపురంలో వైద్యశిబిరం

వెంకటాపురం(పెనుగంచిప్రోలు): మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. స్పెషలిస్టు వైద్యులు పాల్గొనే ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వృద్ధురాలికి ట్రై సైకిల్ అందజేత



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండలో ఇటీవల కాలు విరిగిన వృద్ధురాలు కొమ్మూరి సుబ్బమ్మకు గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యాన గురువారం ట్రై సైకిల్ అందజేశారు. ఆమె తన పరిస్థితిని గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషాకు వివరించి సాయం చేయాలని అభ్యర్థించింది. స్పందించిన పాస్టర్ ఎలీషా ట్రై సైకిల్ కొనుగోలు చేసి ఆమెకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మానవసేవే మాధవసేవగా భావించి సాయం చేసినట్లు ఎలీషా తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రమేష్, రాజేశ్వరి, శ్రీను, మట్టా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



నందిగామ వైద్యశిబిరంలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్

ఆరోగ్యశ్రీతో పేదలకు చేరువైన వైద్యం

నందిగామ టౌన్: మెరుగైన వైద్యం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలు గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరికి వైద్యాన్ని చేరువ చేశారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. నందిగామ పట్టణంలోని అనాసాగరం వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వవైభవం తీసుకురావడంతోపాటు కరోనా మహమ్మారితో సహా 2600లకు పైగా జబ్బులను ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చి వైద్యం అందిస్తున్నారని వివరించారు. అనంతరం శిబిద్ధ ఏర్పాటు చేసిన స్టాల్స్, మందులను ఆయన పరిశీలించారు. ముప్పాళ్ల శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆయన కంటి అద్దాలను పంపిణీ చేశారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.. ఎమ్మెల్సీ అరుణకుమార్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ కుమార్ కోరారు. పట్టణంలోని నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ప్రజలకు చేయగలిగినంత మంచి చేయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వివరించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మీ, కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి రవీంద్ర, నాయకులు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తూ వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనిగండ్లపాడు సచివాలయం-1లో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు నాగమణి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. స్పెషలిస్టు వైద్యులు అందిస్తున్న ఈ వైద్యసేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకుంటుండటం సంతోషదాయకమని చెప్పారు. అనంతరం ప్రజలకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, ఏట సిద్దారెడ్డి, వైద్యులు, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ వూట్ల నాగమణి, సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం

పరిసరాల పరిశుభ్రతపై మానవహారం

పెనుగంచిప్రోలు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంత జీవనం సాధ్యమనే విషయాన్ని అందరూ గుర్తించాలని పెనుగంచిప్రోలు సర్పంచి వేల్పుల పద్మకుమారి సూచించారు. ఆపరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంవారి సంకల్ప సప్తాహ కింద పెనుగంచిప్రోలులో పాఠశాల విద్యార్థులతో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై నినాదాలు చేశారు. అందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు.కార్యక్రమంలో ఎంఈవో డి.రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనిగండ్లపాడులో ..

మండలంలోని అనిగండ్లపాడులోనూ పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరరావు, ఏట సిద్దారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి పాల్గొన్నారు.



మానవహారంలో పాల్గొన్న సర్పంచ్ పద్మకుమారి, ఎంఈవో రవీంద్ర, నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చందర్లపాడు(నందిగామ టౌన్): అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని కోనాయపాలెంలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా తమ పార్టీ వారికే పథకాలు అందించకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. కరోనాతో పరిస్థితులు తట్టుకుని సైతం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేశారన్నారు. మంచి జరిగితేనే రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ప్రజలకు అన్ని రకాలుగా మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరోసారి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గినేని సురేష్, వైఎస్ఎన్ ప్రసాద్, బ్యాంకు ప్రసాద్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

మైలవరం: ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థుల కోసం నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా ఉపకార వేతనాలు అందిస్తారని డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ, హెల్త్ డిస్ట్రిక్ట్ 316డి లయన్ కామినేని అచ్యుతబాబు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉపకార వేతనాలపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ సూరపనేని వెంకటరత్నం మాట్లాడుతూ 1989 నుంచి పేద విద్యార్థినీ విద్యార్థుల కోసం అమెరికాలోని చికాగో రాష్ట్రంలో స్థిరపడిన డాక్టర్ రత్నం చిట్లూరి మరికొందరు ప్రవాస భారతీయుల సహకారంతో స్కాలర్‌షిప్స్ అందజేస్తారన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి 1100 మందికి పైగా అందజేశామన్నారు. అందులో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని 87 మంది రూ.22.75లక్షలు అందుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, డాక్టర్ బి.శివహరిప్రసాద్, గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు.

మురుగు కూపాలుగా ఖాళీ స్థలాలు



గౌతమి స్కూల్ వద్ద చెరువును తలపిస్తున్న ఖాళీస్థలం



అయ్యప్పనగర్‌లో పిచ్చిమొక్కలతో నిండిన ఖాళీస్థలం

- చెత్తాచెదారంతో నిండిపోయిన ఖాళీస్థలాలు..
- పట్టించుకోని స్థలాల యజమానులు
- ప్రబలుతున్న జ్వరాలు
- తగు చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్

జగ్గయ్యపేట అర్బన్ : పట్టణంలో జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం నిండిపోవడంతో పాటు మురుగునీరు చేరుతుండటంతో దోమల ఉధృతి పెరిగి ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాళీస్థలాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి అధ్వాన్నంగా మారడంతో పరిసరాల పరిశుభ్రత దెబ్బతింది. పట్టణంలోని ఆయా ప్రాంతాలలో గృహాల మధ్య సుమారు 120వరకు ఖాళీ స్థలాలు ఉండగా, యజమానులు పట్టించుకోకపోవడంతో ఈస్థలాలన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. ఏళ్లతరబడి ఖాళీగా ఉండటంతో వర్షపు నీరుతోపాటు ఇళ్లలో వినియోగించే నీటిని సైతం కొందరు ఈ ఖాళీస్థలాల్లోకి వదులుతున్నారు. దీంతో దోమల వృద్ధిచెందుతూ ప్రజల జ్వరాల బారినపడుతున్నారు.

చెరువును తలపిస్తున్న ఖాళీస్థలాలు..

పట్టణంలోని ఐదోవార్డు గౌతమిస్కూల్ వద్ద రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న ఓ ఖాళీస్థలం మురుగునీటితో నిండిన చెరువులా మారింది. చింతలతోపు, వెంకటగిరిగుట్ట, సీతారామపురం, పాత వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంతాల మురుగంతా ఈ ఖాళీస్థలంలోకి చేరుతుండటంతో దోమలు వృద్ధిచెందుతున్నాయి. ఈ స్థలంపై కోర్టులో వివాదం నడుస్తుంటంతో 28ఏళ్లుగా ఖాళీగా ఉందని స్థానికులు చెబుతున్నారు. పరిసర ప్రాంతాల మురుగంతా ఇక్కడే చేరుతుండటంతో ఇబ్బందిపడుతున్నట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఖాళీస్థలాల్లో చెత్తాచెదారం, మురుగు చేరకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలి..

ఖాళీస్థలాల్లో వర్షపునీటితోపాటు మురుగునీరు చేరుతోంది. ఖాళీస్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగును ఆయా స్థలాల యజమానులు తొలగించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

కర్లపాటి శ్రీనివాసరావు, శానిటేషన్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు



పారిశుధ్య చర్యలు చేపడుతున్నాం..

ఖాళీస్థలాల్లో మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఖాళీస్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే చర్యలు తప్పవని యజమానులకు హెచ్చరికలు జారీచేశాం. పట్టణంలో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్, దోమల మందును పిచికారీ చేయిస్తున్నాం.ఎర్రకాలువ, ఖాళీ స్థలాల్లో దోమలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

సీహెచ్.నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్